అడల్ట్స్ ఓన్లీ కథ

# సుముహూర్తం

పాతకాలపు పందిరిమంచం..విరహంతో కాగుతున్న పాల నురుగు వంటి మెత్తని దుప్పటి. జాజులుగా జల్లినమౌనం..అగరొత్తుల బిడియం ..ఏదో ఉద్వేగం.. పాల్గ్లాసుతో గడప బైటనుంచి వచ్చే తడబడే పరిమళ లేలేత అడుగుల సందడి కోసం ఆ వేగంతో నా గుండెల సవ్వడి.

ఆ రోజు మా శోభనం.


శోభన వసంతం రాకుండా అడ్డుపడ్డ ఎన్నెన్నో సుదీర్ఘది నాలు..మాసాలు.. వియోగ కాలానికి అంత్య ఘడియలు సమీపించి మరికొంచెం సేపట్లో పరిమళకు నాకూ మధ్య కాలం ఆగిపోయే శుభ దినం.

మా కుటుంబంలో తరతరాలుగా భూత వర్తమానాల్లో ఎక్కడెక్కడ ఎన్నెన్ని వివాహాలయినా..శోభనానికి మాత్రం కుల గురువు సచ్చిదానంద ఆశ్రమ స్వామీజీయే సుముహూర్తం నిర్ణయించడం పరిపాటి.

మా యింట్లో ముత్తాతల నుండి బాబాయిల వరకు ఆగమశాస్త్రం నుండి అంతరిక్ష శాస్త్రం వరకు చదివిన ఉద్దండ సైన్సు పిండాలున్నా అటు సూర్యుడిటు పొడిచినా ఆయన పెట్టిన ముహూర్తాన్ని మాత్రం కుటుంబం అంతా మనసా వాచా కర్మణా శిరసావహిస్తాం. అది ఆయన మీది భక్తి కావచ్చు...ఆయన పెట్టే ముహూర్తం పట్ల నమ్మకం కావచ్చు.. ఆ దివ్య ఘడియల్లో గర్భాదానం జరిగి ఏడాది తిరక్కుండా మాయింట బోసిన వ్వులు చిందించే బుడతల ఉదయం కావచ్చు.

అయితే అదృష్టమో దురదృష్టమో నా వంతు వచ్చేసరికి స్వామీజీ మీన మేషాలు పదే పదే లెక్కపెడుతూంటే ఇంట్లోవాళ్లంతా ఆందోళన పడ్డారు. ఆయన నోటినుంచి వచ్చే అమోఘమైన వాక్కుల కోసం దోసిలి జోడించి మరీ ఎదురు చూసారు.

''చిరంజీవి స్నేహిత్ కుమార్‌ది అద్భుతమైన జాతకం. కానీ..గ్రహ సంచార ప్రభావం వల్ల శోభనం పదే పదే వాయిదాపడే సూచనలు గోచరిస్తున్నాయి. ఎంత ఆలస్యమయినా నేను చెప్పిన ముహూర్తంలో తప్ప ఇతరత్రా జరిగితే అతని



ప్రాణానికే ప్రమాదం వాటిల్లుతుంది'' ఆయన చెప్పినట్టే అలాగే అవాంతరాలు ఎదురవుతూనే వస్తున్నాయి.

ఒకసారి పరిమళకు పని ఒత్తిడి వల్లనో ఏమోగాని నెలసరి సరిగ్గా అదేరోజుకి రావడంతో ముహూర్తం రద్దయింది. మరోసారి తనకు అనుకోకుండా ఆరోజుకి అంకపంకాల జ్వరం...ఇంకోసారి అదేరోజు పల్లెటూళ్లో ఉన్న మా తాతయ్యని ఎద్దుపొడిచి ప్రాణాల మీదికొచ్చిన కబురు తెలిసి ఇంటిల్లిపాదీ వెళ్లిపోయారు.

ఈసారి స్థలం మార్చి చూద్దామని మా అత్తారి ఊళ్లోనే పరిమళ చుట్టాలింట్లో ఏర్పాటు చేసారు.

ఇలా ఎన్నోసార్లు శోభనం వాయిదా పడడానికి పరోక్షంగా సుముహూర్తం కారణమయితే ప్రత్యక్షంగా అనుకోని అవాంతరాలు కారణభూతమయ్యాయి.

చివరికి ఇన్నాళ్లకి ఆ ఘడియ వచ్చినట్టుంది.

పారుపూడి వెంకట సత్యనారాయణ

ఆంధ్రభూమి దిన పత్రిక ఉగాది కథలపోటీలో ఎంపికైన రచన

అందంగా అలంకరించబడిన పూల పానుపు మీద అస్థిమితంగా కూర్చున్నాను నేను.

పరిమళ గది బయట ఉందని తెలుసు. ఆమె నెచ్చెలుల గలగల నవ్వుతలో.. ఆమె సిగ్గుల పోరాటం చేస్తున్నట్టుంది.

తలుపు చప్పుడయింది. ఆమెని లోపలికి తోసి మళ్లీ తలుపు మూసుకుంది.

లోపలికడుగుపెట్టిన ఆమె తనను తాను నిలదొక్కుకుని అక్కడే నేల చూపులు చూస్తోందని నాకు తెలిసిపోయింది.

ఆమె తనంత తానే వచ్చి తన చుట్టూ లేత తామరతూడుల్లాంటి అందమైన చేతులు చుట్టి నా అధరాలకు పాల గ్లాసు అందిస్తుందని నేను ఆశగా చూస్తున్నాను.

నేనే దగ్గరకు వచ్చి తన సిగ్గు తెరను సున్నితంగా తొలగించి.. తనను పూలపానుపు దగ్గరకు తీసికెళ్తానని ఆమె ఊహిస్తోందనుకుంటాను. నిశ్శబ్దం ఎంతకీ తరగడం లేదు. కాలం అలాగే కరిగిపోతుందని భయపడి చివరకు నేనే చొరవగా ముందుకొచ్చాను. నా చేతులు పరిమళను చుట్టేసాయి. ఆమె పాల గ్లాసు అందించింది మోమును పైకెత్తలేని సిగ్గు బరువుతో.



చెయ్యి తిరిగిన శిల్పకారుని చేతిలో మలచబడిన శిల్పంలోని నునుపు ఆమె మేనిలో దర్శనమిస్తోంది. శరీరం సంధించిన విల్లులా చక్కని వంపుతో వుంది. ఆమె అపురూపమైన సౌందర్యవతి కాకపోయినా సంపూర్ణ ఆరోగ్యవంతురాలు. ప్రాణి కోటిని సృష్టిస్తున్న సమయంలో స్త్రీ రాగరంజితమయినట్టు తోస్తోంది. అందుకే ఆయన ఓ అద్భుతమైన నారీస్వరూపాన్ని ఈ ప్రపంచానికందించాడు. జాజుల పరిమళం మత్తెక్కిస్తుంటే నేను మరి ఆగలేక..గ్లాసునందుకుని పక్కనున్న స్టూలుమీద పెట్టి..

''నాకు కావలసింది ఆ అమృతం కాదు'' అన్నాను.

అరుణిమ దాల్చిన మోమును దాచుకునే ప్రయత్నంలో పరిమళ తల మరింతగా వంగిపోయింది.

ఉన్నట్టుండి ఆమెను రెండు చేతులతో పైకెత్తాను. క్షణంలో సగం సేపు ఆమె కళ్లలో హరిణం దర్శనమిచ్చింది.

పక్కమీదకు సుతారంగా దింపగానే ఆమె శరీరం వలపు భారంతో రవంత వణికింది.

ఎంతసేపటికీ ఏ శబ్దమూ రాకపోయేసరికి ఆమె కంగారుగా తలెత్తింది. సమయం చూసి మన్మధుడు బాణమేసాడు.

నా చూపుల్లో చిక్కుకున్నాయి ఆమె చూపులు. నా కళ్లలోని భావానికి అనుకుంటాను ఆమె హృదయం రాగరంజితమైంది. మళ్లీ తల వంచుకోబోయింది కానీ నేను మరి అవకాశమివ్వలేదు.

ఆమె విభ్రమంతో మంత్రించినట్టు అలాగే నా కళ్లలోకి చూస్తూండిపోయింది.

చూపులు బలవంతాన మరల్చుకుని ఆమె చుట్టూ చూసింది. తన అలంకరణ తనకే ముద్దొస్తోంది.

మంచుకొండల మధ్య చలిమంటలా.. జాజుల మధ్యలో ఎర్రని గులాబీలు.. పచ్చని సంపెంగలు... పక్కంతా పరుచుకున్నాయి. వాటి పరిమళంతో మత్తెక్కిన పరిసరాలు..

ఇదంతా మీ కోసమే.. అంతా నన్ను ఆటపట్టిస్తున్నా సిగ్గును కూడా వదిలి నేనే స్వయంగా అలంకరించాను తెలుసా?

క్షణంలో సగం సేపు మాత్రమే విస్తుపోయినట్టు చూసాను నేను. వెంటనే ఆమె అంతరంగాన్ని మనో లాలిత్యాన్ని అర్థం చేసుకుని ఆస్వాదిస్తున్నట్టుగా ఆమె మూసుకున్న కనురెప్పలు మన్మధుని విల్లులా అలరించాయో ఏమో ఆమె కనురెప్పలపై నా అధరాల వెచ్చని స్పర్శకి వివశురాలైంది ఆమె...

''ఇంక చాలు బాబూ'' కోకిల కలకూజితంలా వినిపించి విస్మయమందాను.

మళ్లీ అధర సుధాపానానికి సన్నద్ధమవుతుండగా..

నా పక్కన కొంత సేపటికి ఏదో శూన్యమావరించిన అనుభూతి కలిగి ఉలిక్కిపడి..తడిమి చూసాను. ఆమె లేకపోయేసరికి చప్పున లేచి కూర్చున్నాను.

పక్క ఖాళీ..చేతిని సాచి టేబుల్ లైట్ వేసాను. ఆమె లేదు. అప్పుడు గుర్తొచ్చింది. గంటక్రితమే పరిమళ అమ్మమ్మకి పాము కరిచిందని పట్నంలోని ఆస్పత్రికి తీసుకు పోయారని..పరిమళ పక్కగదిలోనే ప్రేమగా పెంచిన అమ్మమ్మకోసం గుండెలవిసేలా ఏడుస్తూ నెచ్చెలుల ఓదార్పుల మధ్య కూరుకుపోయి ఉందని..

ఎంతకీ నిద్రరాని ఆ రాత్రి ఎప్పుడో నిద్రపట్టాక ఓ సన్నని పిల్ల తెమ్మెర నన్ను సానుభూతిగా పలకరించి వెళ్లిపోయింది.

★★★

మనిషి ఆశాజీవి. అందుకే ఎన్ని అవాంతరాలెదురయినా ఆశగా ఎదురు చూస్తూనే ఉంటాడు.

పరిమళ ఆలోచిస్తోంది.

## శత్రువుకి శత్రువు...

కరీనాకపూర్-ప్రియాంకా చోప్రాకి మధ్య 'కోల్డ్‌వార్' నడుస్తుందని బాలీవుడ్ అంతా కోడైకూస్తుంది. అందుకనేనోమో తాజాగా షాహిద్ కపూర్ సరసన హీరోయిన్‌గా నటించడానికి ప్రియాంక తెగ ఉత్సాహం చూపిస్తోంది. విశాల్ భరద్వాజ్ రూపొందించే కొత్త చిత్రంలో షాహిద్-ప్రియాంక జంటగా నటిస్తున్నారు. కరీనా-షాహిద్ ఒకప్పటి ప్రేమికులు. ఇద్దరూ తమ ప్రేమకు గుడ్‌బై చెప్పేసి చెరో వైపు వెళ్లిపోయారు గనక షాహిద్‌తో నటిస్తే కరీనాని 'గిల్లి'నట్టేనని ప్రియాంక భావిస్తుందని బాలీవుడ్ జనాల ఉవాచ.

పోనీ స్వామీజీ పెడుతున్న ముహూర్తాన్ని కాదని ఏదోలా తంతు జరిపించేయడానికి ఎవరికీ ధైర్యం లేదు. ఎందుకంటే స్నేహిత్ ప్రాణాలతో ముడివడిన సెంటిమెంటు..మనిషిని కట్టిపడేసేదీ బాధపెట్టేదీ కూడా సెంటిమెంటే.

పరిమళకు స్నేహితతో తన పరిచయం గుర్తుకొచ్చింది.

డిగ్రీ అయ్యాక నాన్నగారితో సంప్రదించి..తనను వెంటనే ఢిల్లీలో చదివించే ఏర్పాట్లు చేయించేసింది అమ్మ.

అక్కడకు వెళ్లాక తన జీవితమే మారిపోయింది. ఒక పక్క చదువుకుంటూనే తనకిష్టమైన నాట్యం నేర్చుకోవాలనుకుంది. మంచి ఫైన్ ఆర్ట్స్ ఇన్స్టిట్యూట్‌లో చేరిపోయింది కూడా. ఇంటికి వెళ్లడమే తగ్గించేసింది. అమ్మ కూడా ఎందుకో పెద్దగా ఒత్తిడి చేసేది కాదు. నాన్నగారు మాత్రం విధిగా ఆర్నెల్లకోసారయినా వచ్చి చూసేవారు.

తను డాన్స్ నేర్చుకుంటున్నట్టు అప్పటిదాకా నాన్నగారికి కూడా చెప్పలేదు. కానీ ఓసారి ఆయన చెప్పకుండా తనను చూడాలని వచ్చేసరికి పట్టుబడిపోయింది. కానీ ఆయన చిత్రంగా తనను కోప్పడలేదు. పైగా ఆశీర్వదించారు కూడా. కానీ అమ్మకు చెప్తే నా యిష్టాన్ని కాదన్నదంటే మనసు బాధపడుతుంది కనుక తనే ఎపుడో చెప్తానన్నారు.

ఇద్దరూ తనను కన్నవాళ్లే అయినా...తను అలా అనకూడదేమో గాని అమ్మకంటే నాన్నగారే తనను ఎక్కువగా ప్రేమిస్తారనిపిస్తుంది.

అమ్మకెంత సేపు..సంప్రదాయం..గౌరవం..ప్రతిష్ఠ..వాటికోసం ఎవరినైనా దూరం చేసుకోగలదు. మనసులో అంతటి కాఠిన్యం ఉంది. నాన్నగారు మృదుహృదయులు. ఎవరినీ నొప్పించాలనుకోరు. అవసరమయితే తన అభిప్రాయాన్ని ఎదుటివారి ఇష్టానికి అనుకూలంగా మార్చుకుంటా రనిపిస్తుంది ఆయన్ని చూస్తే.

తను స్నేహిత్‌ను ఇన్స్టిట్యూట్‌లోనే కలుసుకుంది.

ఆరు నెలలకోసారి విద్యార్థులలో ఉత్సాహం నింపడం కోసం ప్రదర్శనలు ఏర్పాటు చెయ్యడం అక్కడ అలవాటే. అదీ..తమ సంస్థ ఏర్పాటు చేసిన ఓ ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో..ప్రాక్టీసు అయిపోయాక కాస్త రిలాక్సింగ్‌గా ఉండడం కోసం అక్కడ ఔత్సాహికులు వేసిన చిత్రాలు చూస్తోంది తను. అందులో బాగా పరిణతి చెందినట్టున్న రెండు చిత్రాలు తనకి బాగానచ్చాయి.

ఓ చెరువు దగ్గర పెద్ద మర్రిచెట్టు..పున్నాగ చెట్టు జంటగా..చెరువు గట్టున ఉయ్యాలలు. వాటిని ఊగుతున్న పదహారేళ్ల పడుచులు..వాళ్లను ఊపుతున్న దాదాపు అదే వయసున్న కుర్రాళ్లు..అందరి మొహాల్లో స్నేహభావం..బాల్యం వీడని ఛాయలు..ఎంతో అపురూపంగా ఉన్న ఆ చిత్రం చూస్తుంటే తనకు బాల్య స్నేహితులందరూ గుర్తొచ్చి కళ్లలో నీళ్లు తిరిగాయి.

ఇంకొక చిత్రం..చెరువు గట్టున కూర్చుని ఓ యువకుడు ఎదురు చూస్తున్నాడు. అతని ఊహలో ఓ అందాల యువతి..దివ్య సౌందర్యరాశిలా వుంది. ఆమె కప్పుకున్న మేలిముసుగు కూడా ఎంత చక్కగా చిత్రించారో..ముసుగులోపల ఆమె రూపురేఖలు అచ్చం మనం ముసుగులోంచి చూస్తున్నట్టే ఉన్నాయి.

''మీకు పక్షపాతం ఎక్కువనుకుంటాను''

ఉలిక్కిపడి వెనక్కి తిరిగింది తను.



అతన్ని ఎక్కడో చూసినట్టుంది. కాని ఎక్కడ చూసిందో గుర్తు రాలేదు. స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడుతున్నాడు.

''మీరు తెలుగువాళ్లా?''

''అంటే మీరూ తెలుగువాళ్లేనన్నమాట. అందుకే అన్నాను మీకు పక్షపాతమని'' అంటూ నవ్వాడు.

''మీది పల్లెటూరా?''

''మీకు పల్లెటూళ్లంటే అంత ఇష్టమా?''

''ఇదేదో తమాషాగా ఉందండోయ్. నేను ప్రశ్న అడిగితే మీరు ప్రశ్నలాగానే సమాధానం చెబుతున్నారు''

''ఇంకోలా చెప్పనా? ఇవి గీసినవాళ్లు తప్పకుండా మీరే అయివుంటారు. అందుకే నా అభిప్రాయం తెలుసుకోవాలనుకుంటున్నారు''

''ఈ అభిప్రాయం మాత్రం తప్పండీ..ఇవి గీసిన వ్యక్తికి మహా మొహమాటం. అందుకే నన్ను పంపించాడు చూసినవాళ్ల అభిప్రాయం తెలుసుకు రమ్మని''

తను వెనక్కి తిరిగింది. ఆ గీసిన వ్యక్తిని చూద్దామని. అక్కడ ఓ పండుజుట్టాయన సిగరెట్ కాల్చుకుంటూ గుప్పుగుప్పున మేఘాలు సృష్టిస్తూ ఆనందించుకుంటున్నాడు.

తనకి చిత్రాల మీద కలిగిన అభిప్రాయం ఆ వ్యక్తిపై కలగలేదు. కాలుష్యం లేని పల్లె వాతావరణం చిత్రించి ప్రకృతిని ఇలా పొగతో కలుషితం చేస్తున్నాడేమిటా అని.

''ఇక్కడ ముసలివాళ్లు కూడా చిత్రాలు గీయడం నేర్చుకుంటారా?'' అంది తను.

అతను ఉలిక్కిపడి..''ముసలి వాళ్లెవరూ లేరే'' అన్నాడు ఆశ్చర్యంగా.

''మీ ముసలి ఫ్రండ్‌కి చెప్పండి. గీసే చిత్రా

## పాపం అశిన్!

**ఇటీవల హొగెనికల్ ప్రాజెక్టు విషయమై తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల మధ్య తలెత్తిన వివాదం సందర్భంగా రెండు రాష్ట్రాల సినిమా వాళ్లూ తమదైన పద్ధతుల్లో నిరసనలు తెలిపారు. తమిళనాడు తరపున చాలామంది తారలు ర్యాలీల్లో పాల్గొన్నారు. కానీ ప్రస్తుతం తమిళంలో బిజీగా వున్న అశిన్ ఎందుకొచ్చిన గొడవని దీనికి దూరంగా వుందిట. తమిళ సినీ రంగం నుంచి లాభపడుతూ తమిళనాడు శ్రేయస్సు కోసం ర్యాలీ తీస్తే హాజరు కాకపోవడం పై తమిళ సినీ పెద్దలు చాలా మంది అశిన్ మీద ఎంతో 'గుస్సా'తో వున్నారట. అందుకనే ఆమెని తమిళ రంగం నుంచి బ్యాన్ చేయాలనే తీవ్రమైన ఆలోచనతో వున్నారట. మరి అశిన్ ఏం చేస్తుందో చూడాలి!**

ల్లోని నిజాయితీ మనిషిలోనూ ఉండాలని'' అంటూ వెళ్లిపోబోయింది తను.

''అదేమిటి?''

''లేకపోతే ఏమిటండీ..ఎంతగా నచ్చాయో ఆ చిత్రాలు నాకు. అచ్చం మాపల్లె ఉంది ఆ రెండు చిత్రాల్లోను, వాటిని చూస్తే నా చిన్నప్పటి స్నేహితులు గుర్తొచ్చారు కూడా. కాసేపాగితే నేనే అవి ఎవరు గీసారో కనుక్కొని అభినందించే దానిని కూడా. కానీ ఇప్పుడలా చెయ్యను''

''అంటే ఆర్ట్‌కంటే కూడా ఆర్టిస్టులోని నిజాయితీని ప్రేమిస్తారన్నమాట'' అంటూ ఓ పెద్ద నిట్టూర్పు విడిచి వెళ్లిపోయాడు. మర్నాడు తన నాట్య ప్రదర్శన..విరహిణి రాధ..పాత్రను అభినయించింది.

ఒకటే చప్పట్లు..ప్రదర్శన అయిపోయాక గ్రీన్ రూంలో కలిసాడు అతను.

''చాలా బాగుందండీ మీ అభినయం. బహుశా మీరెవరినో ప్రేమించి వుంటారు. అందుకే అంత బాగా అభినయించగలిగారు. యామ్ ఐ రైట్?''

''యూ ఆర్ ఫర్‌ఫెక్ట్‌లీ రాంగ్?'' కోపంగా అంది తను.

''అదేంటండీ కళాకారులు కదా మీరు. మీ అభినయంలో నిజాయితీ లేకపోతే ఎలా?''

తనకి ఈసారి కోపం రాలేదు నవ్వొచ్చింది.

''ఐయామ్ రియల్లీ సారీ..నిన్న నేను అలా అనడం తప్పే. మీ ముసలి ఫ్రెండ్‌కి నా సారీ చెప్పండి'' అంది పశ్చాత్తాపంతో.

''అవసరం లేదులెండి. ఆ ముసలాయన ఇవాళ కనిపించడు''

''అదేం?''

''ఆయన చిత్రాలు గీసేవాడు కాదు...చిత్రాలు చూడడానికి వచ్చినవాడు''

''అదేమిటి..అతను మీ ఫ్రెండన్నారు?'' చిరుకోపం తన మాటల్లో.

''నేనెప్పుడన్నాడండీ..మీరే ఎవరో ముసలాయన్ని చూసి చిత్రకారుడు అనుకున్నారు. దానికి నేనేం చెయ్యను?''

తనలో కుతూహలం రేగింది. ''అయితే ఆ చిత్రకారుణ్ణే నాకు చూపించరా?''

''ఎలా చూపించనండీ...నిన్న నా ఎదురుగా అద్దం ఉంది. అందులో నేనే కనిపిస్తున్నాను అప్పటిదాకా..ఇంతలోనే ఆ ముసలాయన నాకు అడ్డం వస్తాని ఎలా ఊహించగలను?''

''అయితే అవి గీసింది మీరా?''

''మీరా కాదు స్నేహిత్ కుమార్..అండీ..''

తర్వాత తమ స్నేహం మూడుపువ్వులు ఆరు కాయలై...అతను హైదరాబాద్ వెళ్లి ఇరువైపుల తల్లిదండ్రులను ఎలా మెప్పించాడో ఒప్పించాడో తెలియదుగానీ ప్రతి విషయానికీ తన పట్టే నెగ్గాలనుకునే తన తల్లి కూడా సంతోషంగా ఒప్పుకుంది.

కానీ ఏ దేవతల శాపమోగాని భార్యాభర్తలను ఒకటిగా చేసే సుముహూర్తమే దూరమయిపోతోంది.

పరిమళ నిట్టూర్పు ఆమడ దూరం వినబడింది.

★ ★ ★

పరిమళ, నేను ఆనందంతో ఉక్కిరిబిక్కిరయ్యాం..ఎందుకో తెలియదుగానీ సచ్చిదానంద స్వామీజీ తమ ఇద్దరినీ వెంటబెట్టుకుని ఆయన ఉండే మంగళాపురం రమ్మన్నారని మా అన్నా వదినా స్వయంగా నాతో కలిసి పరిమళ పుట్టింటికి వచ్చి అక్కాబావలతో సహా ఆమెను వెంటబెట్టుకుని బయలుదేరాం.

ఎట్టిపరిస్థితుల్లోను మరునాటి రాత్రి ముహూర్తం జరిపించేందుకు ఆయన జపహోమాదులు నిర్వరిస్తున్నారట.

బెంగుళూరులో బస్సెక్కాక స్వామీజీ శిష్యులకి రాత్రికే మంగళాపురం చేరుకుంటున్నట్టు సెల్‌ఫోన్‌లో విషయం చెప్పి..ఆరుగురమూ ఊపిరి పీల్చుకున్నాం. ఎంత ఘాట్‌రోడ్డయినా సాయంత్రానికే మంగళాపురం చేర్చే ఐరావత బస్సు ఎక్కాం మరి.

నాకూ పరిమళకు మనసు ఆనందంతో నర్తిస్తున్నా మా అన్నా వదినల కళ్ల పడకుండా ఆ ఉత్సాహాన్ని పైకి తెలియనివ్వడం లేదు. కాని మా నిర్మల వదిన, పరిమళ అక్కయ్య నిశ్చల ముసిముసి నవ్వులతో మా ఇద్దరినీ క్రీగంట కనిపెడుతూనే వున్నారు.

ఇంకెంత? ఈ రాత్రికి నీ పని పట్టనా? అంటున్నట్టు కవ్విస్తూ పెద్దలు చూడకుండా నేను తనవైపు చూసినప్పుడల్లా పరిమళ సిగ్గుతో మెలికలు తిరిగిపోతోంది.

ఓ వంద కిలోమీటర్ల వరకు ఏ కుదుపులు లేకుండా ఐరావతం దర్జాను వెలగబెడుతూ పరిగెత్తింది రాజసంగా.

ఘాట్ మొదలయింది. చాలాసేపు దారి పొడవునా కనిపించే పొడవైన అందమైన చెట్లను, లోయలను వాగులను చూస్తూ కూర్చున్నాం.

పరిమళకు కడుపులో తిప్పడం మొదలయినట్టుంది. కాసేపయ్యాక కళ్లు మూసుకుంది.

బస్సు శరవేగం తగ్గించి మందంగా కుదుపులతోనే జాగ్రత్తగా సాగిపోతోంది.

అప్పటివరకు బస్సు అద్దాలమీంచి

## మా మంచి కోడలు

**దాదాపు పదిహేనేళ్ల క్రితం అమితాబ్ బచ్చన్ ఎబిసిఎల్ (అమితాబ్ బచ్చన్ కార్పొరేషన్ లిమిటెడ్) అనే కంపెనీని పెట్టి హిందీ, తెలుగు, తమిళం.. ఇలా అనేక భాషల్లో సినిమాలు తీసి చేతులు కాల్చుకున్నాడు. 'స్టార్ ప్లస్'లో కరోడ్‌పతి కార్యక్రమానికి యాంకరింగ్ చేయడంతో మళ్లీ తన నష్టాలన్నీ పూడ్చుకుని కోలుకోగలిగాడు అమిత్. మళ్లీ ఇప్పుడా ఎబిసిఎల్‌ని పునర్వ్యవస్థీకరించాలని అనుకుంటున్నాట్ట. అయితే ఈసారి తన కోడలు ఐశ్వర్యని కంపెనీకి హెడ్‌గా పెట్టి ఆమె ఆధ్వర్యంలో నడపాలనుకుంటున్నాట్ట. ఏడాదికి అరడజను సినిమాలు తీసే వుద్దేశంలో వున్నాట్ట. మామగారి కంపెనీని కోడలు బాగానే మానేజ్ చేస్తుందని అంటున్నారు సినీ పండితులు.**



చిరుజల్లులు పడిన నీళ్లు వెండి దారాల్లా జారుతుంటే ఆనందిస్తున్న జనం ఉలిక్కిపడ్డారు. ఉన్నట్టుండి వర్షం పెద్దదయింది. అది ఏ.సీ. బస్సు కావడాన బయటి చప్పుడు వినబడకపోయినా గాలి వాన చేస్తున్న బీభత్సం గుండెల్లో గుబులు రేపుతోంది.

'బయలుదేరేటప్పుడు కనీసం మబ్బయినా లేదే... హఠాత్తుగా ఇలా ముంచుకొచ్చిందేమిటి?' అందరి మనసుల్లోను అదే ప్రశ్న సుడులు తిరుగుతున్నా ఎవరూ మాట్లాడలేదు. క్రమంగా బస్సు ఊపులకి తోడు..బయట అడవిచెట్ల నీడలకి చీకటి ఆవరించడంతో గమ్మత్తుగా నిద్ర ఆవరించింది.

నేను కళ్లు తెరిచేసరికి చుట్టూ గాడాంధకారం..హోరున వర్షం..బస్సాగిపోయి ఎంతసేపయిందో తెలియదు.

''టైమెంతయింది?'' ఎవరో అడుగుతున్నారు కండక్టర్‌ని.

''త్రీ థర్టీ'' ఉలిక్కిపడ్డాను నేను.

''ఏంటి? రాత్రా పగలా?''

''ఇది తెల్లవారుజామండీ బాబూ..బస్సు ఆగిపోయి చాలా గంటలయింది''

'ఇంక ఈ బ్రతుకింతే' ఎవరి మీదో తెలియని కోపంతో నిస్సహాయతతో నాలో నిరాశ భూతంలా ఆవరించి నిస్సత్తువగా అనిపించింది.

''ఎక్కడున్నాం..మంగళాపురం ఇంకా ఎంత దూరం?''

''యాభై కిలోమీటర్లు..కాని రాత్రంతా తుపానుకి దారిపొడవునా చెట్లు పడిపోయినట్లున్నాయి. అటూ ఇటూ కూడా దారి బ్లాకయిపోయింది. తెల్లారి బాగా వెలుగొచ్చి ఏ కంట్రాక్టరో పుణ్యం కట్టుకుంటే తప్ప చెట్లు తీసేసి ఎదట లారీలను ఓ పద్ధతిలో నడిపిస్తే తప్ప మనం చెయ్యగలిగినదేమీ లేదు'' తన పనయిపోయినట్టు కండక్టర్ నిద్రలోకి జారుకున్నాడు.

'పరిమళ, తను శాపగ్రస్తులై ఉంటారు. స్వామీజీ పెట్టిన ఈ ముహూర్తంలో ఈపాటికి ఒకరికౌగిలిలో ఒకరు తియ్యగా ఒదిగిపోయి కలలు నిజం చేసుకోవలసిన తామిద్దరూ..ఇలా పదిగంటలుగా ఆగిపోయిన బస్సులో ఫ్' భారంగా నిట్టూర్చాను నేను.

చాలామంది ప్రయాణీకులు నిద్రలో ఉన్నారు కనుక అదృష్టవంతులు.

కడుపులో గాబరాతో ఆందోళనతో పరిమళకి ఈ గాలీవానా ఇపుడే రావాలా అని నాకూ రాత్రంతా నిద్ర లేదు.

తెల్లారుతున్న సూచనలు కానవస్తున్నా ఆగిపోయిన అన్ని బస్సుల వాళ్లు చెయ్యగలిగినదేమీ లేక డ్రయివర్లు కూడా ఆ స్టీరింగుల మీదే తలలు పెట్టుకుని నిద్రలోకి జారుకున్నారు.

నేను పరిమళ వైపు జాలిగా చూస్తూ..''పరిమళా తెల్లవారుతున్నట్టుంది. కాస్త చల్లగాలికి అలా నాలుగడుగులు వేసొద్దాం పద'' పరిమళ సందేహం గమనించి మళ్లీ నేనే అన్నాను. ''హరి బ్రహ్మాదులొచ్చినా రోడ్డుకడ్డంగా ఉన్న చెట్లు తియ్యందే ఈ బస్సులెక్కడికీ పోవులే. పద..చల్లగాలి తగిల్తే నీకూ కడుపులో ఆరాటం తగ్గుతుంది''

ఏమనుకుందో ఏమో ఒక్క క్షణం వాళ్లక్కయ్యను లేపి మేం బయటకి వెళ్తున్నామని చెప్పాలనుకుని విరమించుకున్నట్టుంది. కనీసం పడుకున్న వాళ్లకయినా నిద్రాసుఖం ఎందుకు దూరం చెయ్యాలని..

బస్సు దిగి అలా నడుచుకుంటూ ఇద్దరమూ ఆ అడవిలో ఎంతదూరం వెళ్లామో మాకే తెలియదు.

గాలి ఉధృతం తగ్గింది. చల్లగాలిలో నడుస్తుంటే ఇద్దరికీ అలసటంతా ఎవరో చేత్తో తీసేసినట్టయింది. మనసంతా తెలియని ఆహ్లాదంతో నిండిపోయింది.

ఆ తెల్లవారు జాము..ఆ ప్రదేశమంతా పేరు తెలియని ఎర్రని పూలతో బరువెక్కిన చెట్లతో పగడాల దీవిలా వుంది.

మబ్బుల చాటున దాక్కున్న వెలుగు చుక్క విచ్చుకుంటున్నట్టు తెలుపు ఎరుపు పసుపు కలిసిన నారింజ వర్ణం విచ్చుకుంటోంది.

అక్కడ అడవిపూల పరిమళాలు మోసుకు వస్తున్న గాలి చప్పుడు సంగీత విద్వాంసుడి చేతిలో లయబద్ధంగా మోగుతున్న వాద్యంలా వుంది. చెట్ల సందుల్లోంచి గాలి మురళీనాదం రవళిస్తున్నట్టే ఉంది. అక్కడ ఏటవాలుగా ప్రవహిస్తున్న ఓ జలపాతం కెరటాలపై జల తరంగిణి..ప్రతిధ్వనిస్తోంది.

చాలాసేపు నడిచాక ఆ పరిసరాలకు ముగ్ధులయినట్టో..మరి నడవలేకో పరిమళ తడిసిన ఆ పచ్చని నేలపైనే చతికిలబడి..వెనక్కి వాలింది. ఆకాశపు కిటికీలోంచి తొంగిచూసిన మెరుపు కిరణం ఆమె అందమైన దేహపు వంపుల్లో ముడతల్లో తనను తాను అర్పించుకుని నిక్షిప్తమైపోయింది.

పచ్చని నేలపై...అపురూపమైన భంగిమలో కళ్లుమూసుకున్న ఆమె...పొరబాటున దివినుండి రాలిన బంగారు ఉదయ కిరణంలా వుంది. పక్కనే కొండల్లోంచి ప్రవహిస్తున్న ఆ వాగు ఒక ఎరుపును సంతరించుకుని రహదారిలా వుంది.

ఆ పరిసరాలన్నీ ఏ అపూర్వ చిత్రకారుని కాన్వాస్‌పైనో మలచబ

## (డీ)గ్లామర్ సినిమా!

**ఫిలింనగర్‌లో తాజాగా వినిపిస్తున్న ఓ వార్త ఏంటంటే- అల్లరి నరేష్-ఇలియానా కాంబినేషన్‌లో సినిమా! నరేష్ స్వయంగా రాసుకున్న కథ-ప్రకారం ఓ అందవికారమైన భర్త-అందాల రాశి అయిన భార్య నడుమ జరిగే ఇతివృత్తంతో సినిమా సాగుతుందిట. బడ్జెట్ కూడా కోటిన్నర మించి కాదట. కానీ ఇలియానా రెమ్యునరేషనే కోటి వరకూ వుంది! అంతేకాదు, అల్లరి నరేష్ లాంటి హీరోకి జోడిగా నటిస్తే తన ఇమేజ్ ఏమవుతుందో అనే భయం కూడా ఇలియానాకి వుండచ్చు అంటున్నారు ఆమె సన్నిహితులు. ఏదేమైనా ఆలోచన బాగానే అనిపిస్తోంది! ఆచరణలో ఏమవుతుందో చూడాలి మరి!**



కథా నిలయం ENTERED శ్రీకాకుళం

డిన వర్ణ చిత్రంలా అద్భుతంగా ఉన్నాయి.

బంగారు రంగు ఉదయ కిరణాలు..వర్షానికి తడిసిన పచ్చని చెట్లు..వాటి ఆకుల చివరల నుండి జారుతున్న తెల్లని నీటి బిందువులు..కొమ్మపై నుండి ఆకాశంలోకి ఆహారం కోసం ఎగురుతున్న రంగు రంగుల పిట్టలు..పక్కనే పిల్లవాగులో ప్రవహిస్తున్న నారింజరంగు నీళ్లు..నీటి చెంపల్ని తాకుతూ వయ్యారంగా సాగిపోతున్న చేప పిల్లొకటి చెంగున గట్టుమీద పడి మళ్లీ ఆ కంగారుతో వాగులోకి దూకింది. తదేకంగా పరిమళను చూస్తున్న నా హృదయం లయ తప్పింది.

అక్కడక్కడా మేఘాలను కప్పుకున్న ఆకాశంలా..చలికి కాబోలు పరిమళ పమిటను గుండెల మీంచి పైకి లాగి రెండు భుజాలు అందులో ఇమిడేలా దాచుకుంది.

మేఘపు సందులగుండా జారిన కిరణం ఆమె కాలి మెట్టెపై పడి మెరుస్తోంది.

చలిగాలికి ఓ వైపు వత్తిగిల్లిన ఆమె కప్పుకున్న చీర చెరగులోంచి జడలోని సంపెంగలు కొంటెగా నవ్వుతున్నాయి. పిల్లతెమ్మెర ఊపుకి ఆమెలో పుట్టిన చిరుచలికి ఆమె ఎత్తయిన ఎద అటూ ఇటూ కదులుతూంది.

ఆ అందమైన ప్రత్యూషంలో ఆమె ఎక్కడి నుండో దిగి వచ్చిన దేవ కన్యలా సజీవ శిల్పంలా వుంది.

హిమవత్ శిఖరాల్లా ఎత్తయిన గుండెలు..అరకు లోయలా పొత్తికడుపు..సన్నని వాగులా నడుము..విశాలమైన ఎడారిలా జఘనం..అందాల మెడ వంపు...అలవోకగా విరిసిన జడ..బాపు కుంచెలా..

ఒక్కసారిగా నాకేమయిందో తెలియదు. ఎందుకో ఓసారి ఆకాశం వైపు, నీళ్ల వైపు చెట్లవైపు వీస్తున్న మందమారుతం వైపు పచ్చని నేలవైపు సాక్షీభూతాలన్నట్టుగా చూసాను.

సుముహూర్తమిదే అని అవి సందేశమిస్తున్నట్టనిపించి ముందుకడుగేసాను.

అంతే..మరుక్షంలో నిశ్శబ్దంగా ఆమె మీదికి వంగాను..పరిమళ అడ్డు పెట్టలేదు. తన్మయంగా కళ్లుమూసుకునే వుంది.

చిగురుటాకుల్లా కంపిస్తున్న ఆమె పెదవులపై తొలిముద్దు తాకిడికి సన్నని విద్యుదాఘాతం తగిలినట్టు మా ఇద్దరి మెదళ్లూ బ్లాంకు అయిపోయినట్టున్నాయి.

తేరుకోకముందే మరుక్షణంలో శరీరంలోని అన్ని అవయవాలు పోటీపడి నరాల కొసలతో సందేశాలు పంపుతున్నాయి. మోడ్పులైన ఆమె కళ్లు అరమోడ్పులయ్యాయి. తృప్తికీ అసంతృప్తికీ మధ్య లెక్కపెట్టలేనన్ని ఉచ్ఛ్వాస నిశ్వాసాలు..

అసంకల్పిత ప్రతీకార చర్యలా ఎప్పుడు నాకు తెలియకుండానే నేనూ ఆమె పక్కగా వాలానో ఆమెను దగ్గరగా లాక్కుని ఆ భూదేవి పచ్చని ఒడిలోనే ఆమె మెడ వంపులో నా చేతులను చుట్టుకుని నా గడ్డం కింద ఆమె శిరస్సును పొదివి పట్టుకుని నా వెచ్చని ఊర్పులకు పొడిగా మారి చిరుగాలికి కదులుతున్న ఆమె ముంగురులను సుతారంగా సవరిస్తూంటే...

ఆ క్షణం... ఆనందం కరిగి అర్ణవమైంది. గాలి నిలబడి చూసింది. వాగు ముచ్చటగా వయ్యారాలు పోయింది. దూరంగా కొండలు గాంభీర్యాన్ని సంతరించుకున్నాయి. పక్షులు పసిపిల్లల్లా తెగ గంతులేసాయి.

నేను మరి ఆగలేదు. ఆమె నా చేతిలో పోటెత్తిన కెరటంలా కదం తొక్కింది. ఆమె చేతి వేళ్లు నా వెన్నెముక మీదుగా పాకుతూంటే.. మాకు హృదయ స్పందనలు తెలుస్తున్నాయి. అసంకల్పితంగానే మా ఇరవై వేళ్లు పెనవేసుకున్నాయి.

ఒక్కసారిగా వీచిన గాలికి చెట్ల ఆకుల మీంచి రాలిన నీటి బిందువులు, ఎర్రని పూలు కలిసి అక్షింతలు జల్లినట్టు మా శరీరంపై ముత్యాలు, పగడాలు కలిపిన వాన కురిపించినట్టనిపించింది. అవి అప్రయత్నంగా మా మీద రాలుతూంటే ఆ పగడాల దీవిలో మేం తనివితీరా ఆడి అలసి అలౌకిక స్థితిలోకి జారిపోయాం. అందులో వసంతాలు, గ్రీష్మాలు, వర్షాలు, శిశిరాలు.. ఋతువులన్నీ నిశ్శబ్దంగా కదిలిపోతున్నాయి. మా మనసుల్లాగే ధరిత్రి నిశ్శబ్దమైంది.


అప్రయత్నంగా ముంచుకొచ్చిన నవ్వును ఆమె పెదవి కింద నొక్కిపడుతూంటే, నవ్వి ఎన్నో శతాబ్దాలయినట్టు నేను మాత్రం నవ్వును ఆనందాన్ని దాచుకోకుండా ఉప్పెనలా నవ్వి తర్వాత ఆమె పెదవిని మునిపంట నొక్కిపట్టాను.

చాలాసేపటి తర్వాత...

దూరంగా బస్సు హారన్ ఆ పగడాల దీవిలా వున్న అడవిలో ప్రతిధ్వనిస్తూంటే ఇద్దరమూ చెట్టాపట్టాలేసుకుని ఆమె పైటకొంగునే నాకు గొడుగులా కప్పుకుని బస్సువైపు పరుగెత్తాం వచ్చిన దారిని వెదుక్కుంటూ..

ఉన్నట్టుండి మళ్లీ వర్షం మొదలైంది. ఆకుల మీంచి పడే వర్షపు చినుకులు.. విచ్చుకుంటున్న అడవిపూలు విప్పారిన ముఖాలతో వీడ్కోలిస్తుంటే దంపతులిద్దరమూ ఉత్సాహంతో ఉరుకులు పరుగులతో బస్సును చేరుకుంటుండగా దూరం నుంచి గమనిస్తున్న మా అన్నావదినలు, పరిమళ అక్కాబావలు, అంతకు మునుపు కళ్లు తెరవగానే మేమిద్దరం కనిపించక బస్సు ఆగిపోయినందుకు సుముహూర్తం జారిపోయినట్టేనని అంతవరకు ఆందోళన పడినా అనుభవజ్ఞులైన వాళ్లంతా మా ఇద్దరి ముఖాలు చూడగానే ఏదో అర్థమైనట్టే తలలు పంకించి ముసిముసిగా నవ్వుకుంటున్నట్టు తోచి మా ఇద్దరి తలలు తీయని తలపులతో పులకలెత్తాయి.

☆



## పార్వతి ఆనందం

**నిదానమే ప్రధానం అనే మాటను పాటిస్తాను అని చెప్పే పార్వతీ మెల్టన్ ఈ సూత్రం ప్రకారం మంచి చాన్సులనే సంపాదించుకుంటోందిప్పుడు. ఇటీవల 'జల్సా'లో నటించడం ద్వారా మంచి మార్కులు కొట్టేసిన పార్వతి తాజాగా పవన్ కల్యాణ్ హీరోగా నిర్మాణం కాబోయే 'పులి' సినిమాలో హీరోయిన్‌గా సెలెక్ట్ అయిందిప్పుడు. దీంతో తెగ సంబరపడుతోంది పార్వతి. ఈ సినిమాని నా కెరీర్‌కి ఎంతో మంచి జరిగేలా ఉపయోగించుకుంటానంటోంది. ఆల్ ది బెస్ట్.**